క్లుప్తంగా

ఏబీవీపీ నాయకులపై దాడి అమానుషం

కొండమల్లేపల్లి : ప్రైవేట్ యూనివర్సిటీలకు అనుమతులు ఇస్తూ అనుమతులు లేని ప్రైవేట్ కాలేజీలకు యూనివర్సిటీల పేరుతో అడ్మిషన్లు తీసుకోవడాన్ని ఖండిస్తూ ఏబీవీపీ ఆధ్వర్యంలో ఐఆర్ ఎడ్యుకేషనల్ బోర్డు ముట్టడి సందర్భంగా ఏబీవీపీ నాయకులపై దాడి అమానుషమని ఏబీవీపీ స్టూడెంట్ ఫర్ సేవా జిల్లా ఇన్‌చార్జ్ కొత్త అఖిల్ శనివారం ఒక ప్రకటనలో ఖండించారు. విద్యార్థుల పక్షాన పోరాడుతున్న ఏబీవీపీ నాయకులపై పోలీసులు వ్యవహరించిన తీరు సిగ్గు చేటన్నారు. ఏబీవీపీ రాష్ట్ర కార్యదర్శి ఝాన్సీని అరెస్టు చేయడం సరికాదన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రశ్నించే గొంతును అణచివేస్తుందని పేర్కొన్నారు. ఏబీవీపీ నాయకుల పట్ల అమానుషంగా ప్రవర్తించిన పోలీసు సిబ్బందిని సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు.

ధాన్యం కొనుగోలు చేయాలని ధర్నా

చింతపల్లి : మండల కేంద్రంలోని ఐకేపీ సెంటర్‌లో ధాన్యాన్ని కొనుగోలు చేయాలని డిమాండ్ చేస్తూ శనివారం హైదరాబాద్-నాగార్జునసాగర్ రాష్ట్ర రహదారిపై మండల కేంద్రంలో రైతులు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు రైతులు మాట్లాడుతూ మండల కేంద్రంలోని ధాన్యం కొనుగోలు కేంద్రంలో గత పదిహేను రోజుల నుంచి అధికారులు ధాన్యం కొనుగోలు చేయడం లేదని ఆరోపించారు. లారీలు లేని కారణంగా ధాన్యం కొనుగోలు చేయడం లేదని అధికారులు చెబుతున్నారని, దీంతో రైతులు ధాన్యం రాశుల వద్ద పడిగాపులు కాయాల్సి వస్తుందన్నారు. కాగా ధాన్యాన్ని కొనుగోలు చేస్తామని అధికారులు హామీనివ్వడంతో రైతులు ధర్నా నిర్వహించారు.

‘అసత్య ఆరోపణలు సరికాదు’

కొండమల్లేపల్లి : గ్రామాభివృద్ధికి నిధులు రాకున్నా తన సొంత నిధులతో అభివృద్ధి చేశానని, కావాలనే తనపై అసత్య ఆరోపణలు చేయడం సబబు కాదని కొండమల్లేపల్లి మండల పరిధిలోని కొత్తబావి గ్రామపంచాయతీ సర్పంచ్ జబ్బు యాదయ్య పేర్కొన్నారు. శనివారం ఆయన స్థానికంగా విలేకరులతో మాట్లాడుతూ కొత్తబావి గ్రామపంచాయతీలోని కుమ్మరిగూడెంలో వేసిన సీసీ రోడ్డును ఎవరో కావాలనే బండితో రోడ్డుని తొక్కించి నాసిరకమని పేర్కొంటూ ప్రచారం చేశారని వాపోయారు. ఆయన వెంట సూదనబోయిన యాదయ్య, దాసరి దుర్గయ్య, పిల్లి కొండల్, దోమల వెంకటయ్య తదితరులున్నారు.

వీఓఏల వంటావార్పు


సహపంక్తి భోజనాలు చేస్తున్న వీఓఏలు

పెద్దవూర : తమ న్యాయమైన సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ వీఓఏలు చేపట్టిన నిరవధిక సమ్మె శనివారం 27వ రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా వీఓఏలు వంటా వార్పు చేసి, సహపంక్తి భోజనాలతో నిరసన వ్యక్తం చేశారు. బీఆర్‌కేల సంఘం జిల్లా అధ్యక్షుడు చిలుముల దుర్గయ్య మాట్లాడుతూ సమస్యలను పరిష్కరించాలని సమ్మె చేపట్టి నెలరోజులు కావస్తున్నా ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు లక్ష్మీ, పద్మ, మంజుల, సుశీల, విద్యాసాగర్, మదన్, సత్యనారాయణ, పాపయ్య పాల్గొన్నారు.

ఉపాధి కూలీల వేతనం పెంచాలి

చిట్యాల : ఉపాధి హామీ పథకంలో పనిచేస్తున్న కూలీల వేతనాన్ని రోజుకు రూ.600లకు పెంచాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ సభ్యుడు కత్తుల లింగస్వామి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. వెలిమినేడు గ్రామంలో ఉపాధి హామీ పథకం సర్వే కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. గ్రామంలో జరుగుతున్న ఉపాధి హామీ పథకం వివరాలు, కూలీల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధిహామీ పనులు చేసేచోట మెడికల్ కిట్లు, కూలీలకు నీడ, మంచినీటి సౌకర్యాలతోపాటు పనిముట్లు అందజేయాలన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు అర్రూరి శ్రీనివాస్, పంది నరేష్, అర్రూరి శంభయ్య, అర్రూరి నర్సింహ, నాతి వెంకట్రామయ్య, ఏడుకొండల బసవయ్య, అండాలు, పద్మ, పాల్గొన్నారు.

పోలీసులపై చర్యలు తీసుకోవాలి

నల్లగొండ టూటౌన్ : ప్రభుత్వ నిబంధనలు పట్టించుకోకుండా యూనివర్సిటీ పేరుతో అడ్మిషన్లు తీసుకుంటున్న కళాశాలపై చర్యలు తీసుకోవాలని పోరాడుతున్న ఏబీవీపీ రాష్ట్ర కార్యదర్శి ఝాన్సీని తీవ్రంగా కొట్టిన ఏసీపీ శివమారుతి, సీఐ నారాయణరెడ్డి, కానిస్టేబుల్ తులసిపై చర్యలు తీసుకోవాలని ఏబీవీపీ జిల్లా కన్వీనర్ ఆవుల సంపత్‌కుమార్ డిమాండ్ చేశారు. శనివారం నల్లగొండ పట్టణంలోని ఏబీవీపీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ సమావేశంలో ఏబీవీపీ నాయకులు జయేందర్, వంశీ, శివరెడ్డి, ప్రశాంత్ పాల్గొన్నారు.

పంచాయతీలకు పక్కా భవనాలు

- ఎన్‌ఆర్‌ఈజీఎస్ నిధులతో నిర్మాణం
- ఒక్కోదానికి రూ.20 లక్షలు కేటాయింపు
- నాలుగు గ్రామాల్లో ఇప్పటికే పనులు ప్రారంభం
- మూడుచోట్ల త్వరలో ప్రారంభించేందుకు కసరత్తు
- హర్షం వ్యక్తం చేస్తున్న గ్రామస్తులు


గార్లకుంటపాలెంలో పిల్లర్ల దశలో ఉన్న పంచాయతీ భవన నిర్మాణ పనులు


ఇసుకబావిగూడెంలో పంచాయతీ భవనం నిర్మాణం కోసం తవ్విన పిల్లర్ గుంతలు

మాడుగులపల్లి : రాష్ట్ర ప్రభుత్వం పాలనా సౌలభ్యం కోసం చిన్నగ్రామాలను, తండాలను పంచాయతీలుగా గుర్తించింది. కొత్త పంచాయతీలను ఏర్పాటు చేసినా వాటికి పక్కా భవనాలు నిర్మించక పోవడంతో గత్యంతరం లేక అరకొర వసతుల నడుమ అద్దె భవనాల్లో కొనసాగించాల్సిన పరిస్థితి. దీంతో గ్రామసభలు, పాలకవర్గ సమావేశాలు, పంచాయతీల నిర్వహణ కష్టతరంగా మారింది. వీటికి తోడు కొన్ని పంచాయతీ భవనాలు శిథిలావస్థకు చేరి ఎప్పుడు కూలిపోతాయో తెలియని దుస్థితి. ఈ ఇబ్బందులను గుర్తించిన ప్రభుత్వం శాశ్వత భవనాలు నిర్మించాలని తలపించింది.

ఏడు పంచాయతీ భవనాలకు రూ. కోటీ 20 లక్షలు మండలంలోని మాడుగులపల్లి, ఆగామోత్కూరు, ఇసుకబావిగూడెం, చెరువుపల్లి, గార్లకుంటపాలెం, నారాయణపురం, సీత్యాతండా పంచాయతీలకు నూతన భవనాలు నిర్మించాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఒక్కోదాని నిర్మాణానికి మహాత్మాగాంధీ గ్రామీణ ఉపాధి హామీ పథకం (ఎన్‌ఆర్‌ఈజీఎస్) నిధులు రూ. 20 లక్షల వెచ్చించనుంది. ఇప్పటికే గార్లకుంటపాలెం, ఇసుకబాయిగూడెం, నారాయణపురం గ్రామాల్లో పనులు ప్రారంభమయ్యాయి. ఈనెలాఖరులోగా ఆగామోత్కూరు, మాడుగులపల్లిలోనూ ప్రారంభించేందుకు పంచాయతీరాజ్ శాఖ అధికారులు కసరత్తు చేస్తున్నారు.

నాలుగు కొత్త పంచాయతీలకు..

మండలంలో నారాయణపురం, గార్లకుంటపాలెం, ఇసుకబాయిగూడెం, సీత్యాతండా కొత్త పంచాయతీలుగా ఆవిర్భవించాయి. సీత్యాతండా, ఇసుకబాయిగూడెం, గార్లకుంటపాలెంలో అద్దె భవనాల్లో పంచాయతీ కార్యకలాపాలు కొనసాగున్నాయి. మాడుగులపల్లి, ఆగామోత్కూరు, చెరువుపల్లిలో పంచాయతీ భవనాలు శిథిలావస్థకు చేరడంతో వాటి స్థానంలో కొత్తవి నిర్మించాలని అధికారులు ప్రతిపాదనలు పంపడంతో ప్రభుత్వం పచ్చజెండా ఊపింది. అధునాతన సౌకర్యాలతో ఆరు నెలల్లోపు పూర్తి ఏడు గ్రామ పంచాయతీల్లో పక్కా భవనాలను ఆరు నెలల్లోపు నిర్మించేందుకు అధికారులు కసరత్తు చేస్తున్నారు. ఇప్పటికే నాలుగు గ్రామాల్లో పనులు ఆరంభం కాగా మిగిలిన చోట్ల స్థలాలను గుర్తించారు. జూన్ మొదటి వారంలోపు ఇక్కడ కూడా పనులు ప్రారంభించేందుకు యుద్ధ ప్రాతిపదికన చర్యలు తీసుకుంటారు. ఇప్పటికే మాడుగులపల్లి మండల కేంద్రంలో భవనం నిర్మాణానికి నల్లగొండ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి ఆదేశాల మేరకు స్థలాన్ని గుర్తించి చదును చేశారు. అతి త్వరలో ఇక్కడ పనులు ప్రారంభం కానున్నాయి. ఒక్కో భవనాన్ని 1000 చదరపు గజాల స్థలంలో అధునాతన సౌకర్యాలతో నిర్మించనున్నారు. సర్పంచ్, పంచాయతీ కార్యదర్శికి ప్రత్యేక గదులు, స్టోర్‌రూమ్, సమావేశ మందిరం, కంప్యూటర్‌గది, మల్టీ పర్పస్‌రూం, పంచాయతీలకు కొత్త భవనాలు నిర్మిస్తుండడంతో ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

గడువులోగా పూర్తి చేస్తాం..



నూతన పంచాయతీ భవనాలను ప్రభుత్వం నిర్దేశించిన ప్రమాణాలకు అనుగుణంగా నిర్మించేందుకు చర్యలు తీసుకుంటాం. నాలుగు గ్రామాల్లో ఇప్పటికే పనులు ప్రారంభించాం. అన్ని హంగులతో ఆరు నెలల్లోపు పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నాం. ఎప్పటికప్పుడు పనులు తనిఖీ చేసి వేగంగా జరిగేలా చూస్తాం. పాలకవర్గం సభ్యులు భవన నిర్మాణంపై దృష్టి సారించి పనులు చకచకా జరిగేలా సహకరించాలి.

– నరేష్, పంచాయతీరాజ్ ఏఈ, మాడుగులపల్లి

సంతోషంగా ఉంది..



కొత్తగా ఏర్పాటైన నారాయణపురం పంచాయతీ కార్యకలాపాలు తాత్కాలికంగా ప్రాథమిక పాఠశాల భవనంలోని ఓ గదిలో నిర్వహిస్తున్నాం. ఇబ్బందుల నడుమ సమావేశాలు, ఇతర కార్యక్రమాలు పూర్తి చేస్తున్నాం. ప్రభుత్వం పంచాయతీ భవనం నిర్మాణానికి నిధులు కేటాయించడం సంతోషంగా ఉంది. ఇప్పటికే స్థలాన్ని గుర్తించి చదును చేసి పనులు ప్రారంభించాం. నిర్మాణం పూర్తయితే బాధలు తప్పినట్లే.

– ఆవుల అనిత, సర్పంచ్, నారాయణపురం

స్పోర్ట్స్ అసోసియేషన్ సేవలు అభినందనీయం

- ఎమ్మెల్యే రవీంద్రకుమార్


రక్తదానం చేసిన వారికి పండ్లు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే రవీంద్రకుమార్

దేవరకొండ : దేవరకొండ స్పోర్ట్స్ అసోసియేషన్ సేవలు అభినందనీయమని దేవరకొండ ఎమ్మెల్యే రమావత్ రవీంద్రకుమార్ అన్నారు.శనివారం దేవరకొండ ప్రభుత్వ ఆస్పత్రిలో అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు. అన్ని దానాల్లో కెల్లా రక్తదానం ఎంతో గొప్పదన్నారు. ప్రస్తుత పరిస్థితుల్లో సరైన సమయంలో రక్తం అందక ఎంతో మంది చనిపోతున్నారని ఆయన పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యతగా రక్తదానం చేసేందుకు ముందుకు రావాలని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ఆలంపల్లి నర్సింహ, జెడ్పీటీసీ మారుపాకుల అరుణసురేష్‌గౌడ్, అసోసియేషన్ అధ్యక్షుడు ఎన్‌టీటీ, ఆస్పత్రి సూపరింటెండెంట్ రాములునాయక్, పొన్నెబోయిన సైదులు, బొడ్డుపల్లి కృష్ణ, ఎర్ర రాజు, ఎర్ర యాదగిరి, నాగరాజు పాల్గొన్నారు.

బాలికల వసతి గృహాన్ని ఏర్పాటు చేయాలి


మాట్లాడుతున్న కోరే రమేష్

హాలియా : పట్టణంలో ఎస్సీ, ఎస్టీ, బీసీ బాలికల కోసం ప్రత్యేక హాస్టల్స్‌ను ఏర్పాటు చేయాలని ఎస్ఎఫ్ఐ సంఘం డివిజన్ కార్యదర్శి కోరే రమేష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం పట్టణంలో నిర్వహించిన ఎస్ఎఫ్ఐ నాగార్జున సాగర్ నియోజకవర్గ డివిజన్ కమిటీ ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. సాగర్ నియోజకవర్గంలోని ఆరు మండలాల్లో బాలికలకు ప్రత్యేకంగా హాస్టల్స్ లేకపోవడంతో సుదూర ప్రాంతాలైన మిర్యాలగూడ, నల్లగొండ, దేవరకొండ వెళ్లి చదువుకోవాల్సిన దుస్థితి నెలకొందన్నారు. ఎంత మంది ప్రజాప్రతినిధులు మారిన మధ్య తరగతి విద్యార్థినుల చదువులపై దృష్టి సారించలేదని విమర్శించారు. ఇప్పటికైన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం స్పందించడంతో పాటు స్థానిక ఎమ్మెల్యే ప్రత్యేక చొరవ తీసుకొని బాలికల కోసం ప్రత్యేకంగా వసతి గృహాలను ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. చలకుర్తిలో నిరుపయోగంగా ఉన్న గిరిజన సంక్షేమ హాస్టల్‌ను హాలియా పట్టణ కేంద్రానికి మార్చి అందరి విద్యార్థినులకు ఉపయోగపడే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. లేని పక్షంలో ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ఆందోళన చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో యువజన అధ్యక్షుడు జగదీష్, అనుముల మండల కమిటీ సభ్యులు షేక్ జానీ, ఆలేటి చందు, కడారి నాగరాజ్, హరికృష్ణ, సంపత్, భీమా తదితరులు ఉన్నారు.

శివారు ప్రాంతాలను అభివృద్ధి చేస్తాం



మాట్లాడుతున్న కమిషనర్ రమణాచారి

నల్లగొండ టూటౌన్ : నీలగిరి పట్టణ శివారు ప్రాంతాల్లో కనీస మౌలిక సదుపాయాలు కల్పించి అభివృద్ధి చేస్తామని మున్సిపల్ కమిషనర్ కేవీ. రమణాచారి అన్నారు. శనివారం పట్టణంలోని 7వ వార్డు మారుతినగర్‌లో ఆయన పర్యటించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మున్సిపాలిటీ విలీన ప్రాంతాల్లో నీటి వసతితోపాటు డ్రెయినేజీ, సీసీ రోడ్లు నిర్మించి ప్రజల సమస్యలను పరిష్కరిస్తామని అన్నారు. త్వరలోనే అమృత్ పథకం 2.0 కింద అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక కౌన్సిలర్ మారగోని భవాని గణేశ్, మున్సిపల్ డీఈ వెంకన్న, ఏఈలు రవీందర్, దిలీప్, శానిటరీ ఇన్‌స్పెక్టర్ శంకర్ పాల్గొన్నారు.

ప్రతి వార్డులో చెత్త సేకరణ కేంద్రాలు

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఆదేశాల మేరకు ప్రతి వార్డులో పొడి చెత్త సేకరణ కేంద్రాలు ఏర్పాటు చేస్తామని మున్సిపల్ కమిషనర్ కేవీ. రమణాచారి అన్నారు. శనివారం నల్లగొండ పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలో వార్డు ఆఫీసర్లు, మెప్మా ఆర్పీలకు సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మేరీ లైఫ్ మేరా స్వచ్ఛ్ షెహర్ కార్యక్రమంపై అవగాహన కల్పించారు. వార్డులో ఏర్పాటు చేసే పొడి చెత్త కేంద్రాలకు ఇంటి నుంచి వెలువడే పాత పుస్తకాలు, పాత దుస్తులు, ప్లాస్టిక్ వస్తువులను అందించాలని అన్నారు. ఈ సమావేశంలో మున్సిపల్ అసిస్టెంట్ కమిషనర్ సయ్యద్ ముసాబ్ అహ్మద్, ఈఈ రాములు, పర్యావరణ ప్రేమికుడు సురేష్ గుప్తా, వార్డు ఆఫీసర్లు, మెప్మా సిబ్బంది పాల్గొన్నారు.

ఆరోగ్య పరీక్షలు నిర్వహించుకోవాలి


వైద్య పరీక్షలను నిర్వహిస్తున్న డాక్టర్లు

మిర్యాలగూడ టౌన్ : ప్రతి ఒక్కరూ సంపూర్ణ ఆరోగ్య పరీక్షలను నిర్వహించుకోవాలని కామన్ సర్వీసెస్ హెల్త్ కేర్ సెంటర్, వెల్ నెస్ సర్వీసెస్ లిమిటెడ్ జిల్లా కో ఆర్డినేటర్ చిరుమర్తి శ్రీనయ్య, క్యాంపు జిల్లా కో ఆర్డినేటర్లు బండారు శంకరయ్య, మక్కపల్లి మధు అన్నారు. శనివారం పట్టణంలోని చైతన్యనగర్‌లో గల ఆదిత్య స్కూల్‌లో తెలంగాణ భవన, ఇతర నిర్మాణ కార్మిక సంక్షేమశాఖ బోర్డు -మిర్యాలగూడ ప్రైవేటు ఎలక్ట్రికల్ టెక్నీషియన్స్ యూనియన్ ఆధ్వర్యంలో ఉచిత ఆరోగ్య పరీక్షలను డాక్టర్ పవన్ నిర్వహించారు. ఈ పరీక్షల్లో 210 మంది వివిధ రంగాల్లో పనిచేస్తున్న కార్మికులు వైద్య పరీక్షలను చేయించుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. ప్రధాన ఆధునీక ఆరోగ్య పరీక్షలు, రక్తపోటు పరీక్షలు, రక్త చక్కర పరీక్షలు, చెవి పరీక్షలు, కంటి పరీక్షలు, ఊపిరితిత్తులు, రక్త, మూత్ర పరీక్షలు, ఈసీజి పరీక్షలను నిర్వహించుకొని అనుభవం కలిగిన డాక్టర్ల ద్వారా మార్గదర్శనం తీసుకోవాలన్నారు. ఈ ఉచిత క్యాంపులను ప్రతి కార్మికుడు ఉపయోగించుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో యూనియన్ సినియర్ నేత ఎన్‌వీఎస్ బ్రహ్మాచారి, నాగరాజు, హామీద్, రవి, రాజేష్, సైదులు తదితరులు పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించాలి

నల్లగొండ టౌన్ : పెన్షనర్ల అపరిష్కృత సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని పెన్షనర్ల సంఘం జిల్లా కార్యదర్శి జెల్లా శ్రీశైలం డిమాండ్ చేశారు. శనివారం స్థానిక పెన్షనర్ల భవన్‌లో జరిగిన మండల శాఖ సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. హెల్త్ కార్డులపై అన్ని కార్పొరేట్ ఆస్పత్రుల్లో నగదు రహిత వైద్యం అందేలా చూడాలన్నారు. అనంతరం పుట్టిన రోజు జరుపుకుంటున్న పెన్షనర్లు రాములు, లక్ష్మయ్యను సన్మానించారు. ఈ కార్యక్రమంలో మండల శాఖ అధ్యక్షుడు గజవెల్లి సత్యం, కార్యదర్శి యాద వాసుదేవ్, జెల్లా పుల్లయ్య, ఎన్.రంగయ్య, చక్రపాణి, కేశవాచారి, రమేష్, మహబూబ్‌హుసేన్, జి.వెంకటయ్య, ఎస్.రఘునాథం, మణెమ్మ, రవిప్రసాద్, ప్రతాప్, శంకర్‌రెడ్డి, యాదగిరి పాల్గొన్నారు.

బీటీ రోడ్డు పనులు అడ్డగింత


ముర్పునూతల వద్ద రోడ్డుకు అడ్డంగా వేసిన కంపచెట్లు

చందంపేట : నుంచి ముర్పునూతల వయా కంబాలపల్లికి వెళ్లే రహదారి బీటీ రోడ్డు నిర్మాణాన్ని అడ్డుకున్నారు. గత 70 ఏళ్ల నుంచి అదే దారిన ప్రయాణికులు రాకపోకలు, రవాణా సౌకర్యం ఈ దారి గుండానే జరుగుతుంది. ఇప్పుడు బీటీ రోడ్డు నిర్మాణం జరుగుతుండగా ముర్పునూతలకు చెందిన కొందరు వ్యక్తులు అడ్డుకోవడం సమంజసం కాదని ఆ గ్రామస్తులు పేర్కొంటున్నారు. ముర్పునూతల సమీపంలో నిర్మాణ పనులను అడ్డుకుంటూ దారికి అడ్డంగా కంప వేయడం ఎంత వరకు సమంజసమని ప్రశ్నిస్తున్నారు.ఇప్పటికై అర్థం చేసుకొని బీటీ రోడ్డు నిర్మాణానికి సహకరించాలని కోరారు. లేనిపక్షంలో తామే స్వయంగా దగ్గరుండి బీటీ రోడ్డు నిర్మాణానికి సహకరిస్తామని చందంపేట ప్రజలు అన్నారు.

కొనసాగుతున్న ఫార్మా వ్యతిరేక దీక్షలు


దీక్షలో కూర్చున్న అఖిలపక్ష నాయకులు

మునుగోడు : ప్రజల ప్రాణాలకు హాని కలిగించే ఫార్మా కంపెనీ అనుమతులు రద్దు చేసి, మునుగోడు ప్రాంత ప్రజల ప్రాణాలు కాపాడాలని ఫార్మా వ్యతిరేక కమిటీ కన్వీనర్ భీమనపల్లి సైదులు ప్రభుత్వాన్ని డిమాండ్‌చేశారు. మండలంలోని కిష్టాపురం గ్రామంలో నిర్మిస్తున్న ఫార్మా కంపెనీ పనులు నిలిపివేయాలని డిమాండ్ చేస్తూ ఆ గ్రామంలో చేపడుతున్న రిలే నిరాహార దీక్షలు శనివారం 23వ రోజు కొనసాగాయి. ఈ సందర్భంగా సైదులు మాట్లాడుతూ ఫార్మా కంపెనీ ప్రారంభమైతే వాతావరణ కాలుష్యం ఏర్పడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఏకలవ్య సంఘం సభ్యులు నందిపాటి వెంకన్న, కోనేటి భూమయ్య, అంజయ్య, రాములు, యాదగిరి, నర్సింహ, సుదర్శన్, ఆర్. నర్సింహ తదితరులు పాల్గొన్నారు.

షార్ట్ టర్మ్ కోర్సులకు ఉచిత శిక్షణ

రామగిరి(నల్లగొండ): ఇంటర్మీడియట్ ఒకేషనల్ ఎడ్యుకేషన్ నుంచి షార్ట్ టర్మ్ కోర్సులకు దరఖాస్తులు చేసుకోవాని నల్లగొండలోని సిరి సర్వే అండ్ కంప్యూటర్ ట్రెనింగ్ ఇనిస్టిట్యూట్ ప్రిన్సిపాల్ వి.కిరణ్‌కుమార్ శుక్రవారం ఒక ప్రకటనలో కోరారు. జూనియర్, సీనియర్ ల్యాండ్ సర్వేయర్, ఎం.ఎస్ ఆఫీస్, ఆటో కాడ్, ఫార్మసీ అసిస్టెంట్ 3 నెలల కాలపరిమితి గల కోర్సులకు ఉచిత శిక్షణ ఇవ్వనున్నట్లు తెలిపారు. 2022–23 విద్యా సంవత్సరంలో టెన్త్ ఉత్తీర్ణులయిన వారు వారు అర్హులని తెలిపారు. కోర్సు పూర్తి చేసిన తర్వాత ఉపాధి అవకాశాలు కల్పిస్తామని పేర్కొన్నారు. శిక్షణ పొందిన అభ్యర్థులు ఇంటర్ బోర్డ్ పరీక్ష ఫీజు చెల్లిస్తే సరిపోతుందని వెల్లడించారు. పూర్తి వివరాలకు 8008308063 నంబర్‌ను సంప్రదించాలని కోరారు.

మద్యం తాగి వాహనాలు నడిపితే చర్యలు

నార్కట్‌పల్లి : మద్యం తాగి వాహనాలు నడిపిన వారిపై కేసులు నమోదు చేస్తామని ఎస్ఐ సైదాబాబా అన్నారు. స్థానిక పోలీస్ స్టేషన్‌లో శనివారం ఆయన విలేకరులతో మాట్లాడారు. అనుమతులు లేని ప్రదేశాల్లో మద్యం సేవించి ప్రజలను ఇబ్బందులకు గురిచేయకూడదని అన్నారు. గ్రామాల్లో కొత్త వ్యక్తులు తిరిగితే వారిపై పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు. దుకాణదారులు, వ్యాపారులు సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవడం వల్ల దొంగతనాలను అరికట్టవచ్చన్నారు.

వ్యక్తి అదృశ్యం

మిర్యాలగూడ టౌన్ : మిర్యాలగూడ పట్టణంలోని సీతారాంపురానికి చెందిన సయ్యద్ మొయిజ్ అదృశ్యం అయ్యాడు. శనివారం టూటౌన్ ఎస్ఐ ఎ.సైదిరెడ్డి తెలిపిన వివరాల ప్రకారం.. పట్టణంలోని సీతారాంపురానికి చెందిన సయ్యద్ మొయిజ్ మూడు రోజుల క్రితం ఇంట్లో నుంచి వెళ్లిపోయాడు. దీంతో కుటుంబ సభ్యులు బంధువుల ఇళ్లతో పాటు పరిసరాల్లో వెతికిన ఆచూకీ తెలియకపోవడంతో టూ టౌన్ పోలీస్‌స్టేషన్‌లో కుటుంబ సభ్యులు ఫిర్యాదు చేశారు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఆయన తెలిపారు.

కాంగ్రెస్ శ్రేణుల విజయోత్సవ సంబరాలు


మిర్యాలగూడ : విజయోత్సవ ర్యాలీ నిర్వహిస్తున్న బీఎల్‌ఆర్, నాయకులు


త్రిపురారంలో కాంగ్రెస్ పార్టీ సంబరాల్లో పాల్గొన్న కుందూరు జైవీర్ రెడ్డి


దేవరకొండ లో విజయోత్స ర్యాలీలో పాల్గొన్న మాజీ బాలునాయక్, తదితరులు

మిర్యాలగూడ : కర్ణాటకలో కాంగ్రెస్ పార్టీ విజయ దుందిబీ మోగించిన సందర్భంగా శనివారం దామరచర్ల మండల కాంగ్రెస్‌పార్టీ ఆధ్వర్యంలో బాణాసంచా పేల్చి విజయోత్సవ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు గాజుల శ్రీనివాస్ కొమ్ము దాసు, ఆకారపు గోపాల్, ఆనంద్, ఖాసీం, ఖాదర్, మంగ్తానాయక్, ఖాజా మోయినొద్దీన్, కిరణ్ పాల్గొన్నారు. అలాగే కాంగ్రెస్‌పార్టీ మున్సిపల్ ఫ్లోర్ బీఎల్‌ఆర్ ఆధ్వర్యంలో భారీ ర్యాలీ నిర్వహించి బాణాసంచా పేల్చారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు అర్జున్, పట్టణ అధ్యక్షుడు వేణుగోపాల్‌రెడ్డి, నాయకులు ఎండి.జాని, చిలుకూరి బాలు, రవీందర్‌రెడ్డి, రావు ఎల్లారెడ్డి పాల్గొన్నారు.

తిపురారం : కర్ణాటకలో కాంగ్రెస్ పార్టీ ఘన విజయం సాధించడంతో త్రిపురారం కాంగ్రెస్ పార్టీ , జైవీర్‌రెడ్డి ఆధ్వర్యంలో శనివారం ఘనంగా విజయోత్సవ ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు బుచ్చి రెడ్డి, ఎంపీపీ గౌరవ సలహాధారు శ్రీనివాస రెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ బిట్టు రవి కుమార్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు భాస్కర్ నాయక్, పాల్గొన్నారు.

చింతపల్లి : కర్ణాటకలో కాంగ్రెస్ గెలుపొందడంపై హర్షం వ్యక్తం చేస్తూ చింతపల్లి మండల కేంద్రంతో పాటు కుర్మేడ్, మాల్ వెంకటేశ్వరనగర్ ప్రధాన కూడళ్లో శనివారం కాంగ్రెస్ పార్టీ నాయకులు బాణాసంచా కాల్చి, మిఠాయిలు పంచి సంబరాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే బాలునాయక్, కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు అంగిరేకుల నాగభూషణం, సంజీవరెడ్డి, లింగంపల్లి వెంకటయ్య, జ్వాలా నర్సింహారెడ్డి, వెంకటయ్యగౌడ్, ముచ్చర్ల యాదగిరి పాల్గొన్నారు.

దేవరకొండ : కర్ణాటక అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపుపై హర్షం వ్యక్తం చేస్తూ శనివారం దేవరకొండ పట్టణంలో కాంగ్రెస్ శ్రేణులు సంబరాలు జరుపుకున్నారు. దేవరకొండ మాజీ ఎమ్మెల్యే నేనావత్ బాలూనాయక్ ఆధ్వర్యంలో పట్టణంలోని తాటికోల్ చౌరస్తా నుంచి బస్టాండ్ వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా బాణాసంచా కాల్చి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు ఎండీ యూనూస్, ఎంఏ సిరాజ్‌ఖాన్, జాల నర్సింహ్మారెడ్డి, శ్రీధర్‌రెడ్డి, ముక్కమళ్ల వెంకటయ్యగౌడ్, కొర్ర రాంసింగ్,కిన్నెర హరికృష్ణ, సంజీవరెడ్డి, బోడ్యనాయక్, వంశీ, వెంకటయ్య, సాయి, సతీష్‌రెడ్డి పాల్గొన్నారు.

త్రిపురారం : కర్నాటకలో రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ఘన విజయం సాధించడంతో త్రిపురారం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో శనివారం ఘనంగా విజయోత్సవ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు కుందూరు జైవీర్‌రెడ్డి హాజరై కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలతో ఉత్సాహంగా సాగర్ రోడ్డుపై ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నాయకులు బుచ్చి రెడ్డి, అనుముల శ్రీనివాసరెడ్డి, రవి కుమార్, అధ్యక్షుడు భాస్కర్ నాయక్, శ్రీనివాస్, వెంకట్ రెడ్డి, టాకూర్ రాజారాం పాల్గొన్నారు.

అడవిదేవులపల్లి : కర్నాటక రాష్ట్రంలో కాంగ్రెస్ విజయభేరి మోగించడాన్ని హర్షిస్తూ శనివారం మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో బాణా సంచా పేల్చి స్వీట్లు పంపిణీ చేసి సంబరాలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు బండి నాగేశ్వర్‌రావు, పెద్దింటి రాంమ్మూర్తి, వెంకటేశ్వర్లు, హన్మంతు, మల్లికార్జున్, హనుమయ్య, అంజి పాల్గొన్నారు.

వేములపల్లి : కర్ణాటకలో కాంగ్రెస్ పార్టీ సాధించిన ఘన విజయంపై మండల కేంద్రంలో మండల పార్టీ అధ్యక్షుడు మాలి కాంతారెడ్డి ఆధ్వర్యంలో శనివారం కాంగ్రెస్ నాయకులు బాణా సంచా పేల్చి సంబురాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పీసీసీ డెలిగేట్ మెంబర్ కృష్ణయ్య, కిసాన్‌సెల్ మండల అధ్యక్షుడు తంగెళ్ల సత్తిరెడ్డి, మధు, హాజీ, కొమ్ము వెంకన్న, వినోద్, గిరి, మట్టయ్య, పుట్టల గురవయ్య, చంటి, అశోక్ పాల్గొన్నారు.

హాలియా : కర్ణాటక రాష్ట్రంలో జరిగిన అసెంబ్లీ ఎన్నికల ఫలితాల్లో కాంగ్రెస్ పార్టీ సంపూర్ణ మేజార్టీతో విజయం సాధించడంపై శనివారం పట్టణంలో ఆ పార్టీ మండల అధ్యక్షుడు కుందూరు వెంకట్‌రెడ్డి ఆధ్వర్యంలో సంబురాల ను ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ కార్యకర్తలు ఆ పార్టీ రాష్ట్ర యువనాయకులు కుందూరు జైవీర్‌రెడ్డి ఎత్తుకొని ఊరేగింపుగా ప్రధాన సెంటర్‌కు తీసుకెళ్లారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు కృష్ణ, శ్రీనివాస్, రాజేందర్‌రెడ్డి, వెంకట్‌రెడ్డి, డాక్టర్ పాండునాయక్, శ్రీనివాస్, మజహార్ మొహినోద్దీన్, శ్రీనివాస్ మల్లారెడ్డి, బూడిద విజయ్, ఏసురాజు ఉన్నారు.

కొండమల్లేపల్లి : కర్నాటక రాష్ట్రంలో నిర్వహించిన ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపొంది అధికారాన్ని చేజిక్కించుకోవడంపై హర్షం వ్యక్తం చేస్తూ కాంగ్రెస్ పార్టీ శ్రేణులు కొండమల్లేపల్లి మండల కేంద్రంలో శనివారం విజయోత్సవ సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా బాణాసంచా కాల్చారు. దేవరకొండ మాజీ ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర పీసీసీ మెంబర్ జాలె నర్సింహారెడ్డి, వైస్ ఎంపీపీ కాసర్ల వెంకటేశ్వర్లు, కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు ఉట్కూరి వేమన్‌రెడ్డి, ఎంఏ.సీరాజ్‌ఖాన్, తేర సత్యనారాయణరెడ్డి, మంగేనాయక్, ఏకుల సురేష్, ఎంపీటీసీ జగన్‌నాయక్, అందుగుల లింగయ్య, నర్ర శ్రీను, సేవానాయక్, ఖదీర్ పాల్గొన్నారు.

పెద్దవూర : కర్ణాటక రాష్ట్ర సార్వత్రిక ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అత్యధిక సీట్లు గెలుచుకోవడంతో శనివారం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని జడ్చర్ల-కోదాడ జాతీయ రహదారిపై బైక్ ర్యాలీ నిర్వహించారు. బాణాసంచా కాల్చి, స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు యాదగిరిగౌడ్, నాయకులు ముత్యాల్‌రెడ్డి, ఊరె వెంకన్న, కిలారి మురళీయాదవ్, పగడాల నాగరాజు, పద్మారెడ్డి, హన్మంతరెడ్డి, కాటేపల్లి వెంకటయ్య, భిక్షం, సుధాకర్‌రెడ్డి, కోట అంజి, గోవిందరెడ్డి, రవిగౌడ్, శ్రీనివాస్‌రెడ్డి పాల్గొన్నారు.

డిండి : కర్ణాటక రాష్ట్రంలో జరిగిన అసెంబ్లీ ఎన్నికల ఫలితాల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపొందడంపై శనివారం మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మండల కేంద్రంలోని రాజీవ్‌గాంధీ చౌరస్తా వద్ద బాణసంచా కాల్చి స్వీట్లు పంపిణీ చేశారు. హర్షం వ్యక్తం చేసిన వారిలో పున్న దినేష్, మూడావత్ మల్లేష్‌నాయక్, బల్మూరి లక్ష్మయ్య, పీర్‌మహ్మద్, కృష్ణయ్య, సాయిబాబా, సతీష్, మల్లేష్, వెంకటేష్, లక్ష్మణ్, తిర్పతయ్య పాల్గొన్నారు.

గుర్రంపోడు : కర్ణాటకలో కాంగ్రెస్ ఘన విజయంతో మండలకేంద్రంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు బాణాసంచా పేల్చి సంబరాలు జరుపుకున్నారు. తెలంగాణాలోనూ వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఘన విజయం ఖాయమని అన్నారు. ఈ కార్యక్రమంలో వెంకటేశ్వర్‌రెడ్డి, సర్వయ్య, జగదీశ్వర్‌రెడ్డి, జగదీశ్వర్‌రెడ్డి, శివాజీ శర్మ, కమతం జగదీశ్వర్‌రెడ్డి, శేషయ్య, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

మాడుగులపల్లి : కర్ణాటక శాసనసభ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఘన విజయం సాధించడంపై హర్షం వ్యక్తం చేస్తూ ఆ పార్టీ మండల నాయకులు శనివారం మండల కేంద్రంలో సంబురాలు నిర్వహించారు. ఈ సందర్భంగా జెడ్పీటీసీ పుల్లెంల సైదులు స్థానికులకు స్వీట్లు పంచి, టపాసులు కాల్చి సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ రాధమాధవరెడ్డి, వెంకన్న, వెంకట్‌రెడ్డి, కోటిరెడ్డి, కొండయ్య, నాగరాజు, అశోక్, నాగిరెడ్డి, అయ్యప్పరెడ్డి, కార్యకర్తలు పాల్గొన్నారు.